WWW.EPAPER.MAHAADAILY.COM
Follow: @ANNTELUGU
ANN తెలుగు
మహా పత్రిక
ఖమ్మం
19-01-2025
భద్రాద్రి కొత్తగూడెం

## ఎన్టీఆర్ కి ఘన నివాళులు

08



- తెలుగు జాతికి వన్నెతెచ్చిన మహోన్నత వ్యక్తి..ఎన్టీ రామారావు

### ప్రాణధాత

## నీకు జోహార్లు

- తాను చనిపోయి నలుగురికి పునర్జన్మనిచ్చిన చేగొమ్మ యువకుడు
- అవయవదానంతో చిరంజీగా నిలిచిన బుర్ర మహేష్
- శోకసముద్రంలో చేగోమ్మ గ్రామ వాసులు
- భారీ ర్యాలీలో అంతిమయాత్రలో పాల్గొన్న ఊరి జనం

02



# అక్రమార్కుల అంతు తేలాల్సిందే..!

## అక్రమాలను వెలికి తీసిన మహా పత్రిక



- పైసా పైసా కూడా పెట్టి విల్లాలు కొన్నాం
- ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి
- ఆక్రమ రిజిస్ట్రేషన్ల నేపథ్యంలో గ్రీన్ ల్యాండ్ డెవలపర్స్ పై న్యాయ చర్యలు
- ఇండో ఖతార్ విల్లాల యజమానుల ఆందోళన

వివరాలు మెయిన్‌లో..

### మావోయిస్టులంతా

## జనజీవన స్రవంతిలో కలవండి



చర్ల పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపు మేరకు గత సంవత్సర కాలం నుండి లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల కుటుంబాలు జిల్లా నుండి అజ్ఞాతంలో ఉన్న వారి కుటుంబాలతో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు.

02

# ప్రాణధాత నీకు జోహార్లు..

## తాను చనిపోయి నలుగురికి పునర్జన్మనిచ్చిన చేగొమ్మ యువకుడు

- అవయవదానం తో చిరంజీగా నిలిచిన..బుర్ర మహేష్
- శోకసముద్రం లో చేగోమ్మ గ్రామ వాసులు
- భారీ ర్యాలీలో అంతిమయాత్ర..పాల్గొన్న ఊరి జనం..





**పాలేరు, జనవరి 18,మహా:** తాను చనిపోతూనే నలుగురికి ప్రాణధానం చేశాడు ఓ యువకుడు.. తన అవయవాలను దానం చేసి నలుగురికి ప్రాణధాత అయ్యాడు.. పదిమందికి ఆదర్శమైయ్యాడు... ఆయనే బుర్రా మహేష్.. తాను ప్రమాదవశాత్తు చనిపోయి తన అవయవాలు నలుగురికి దానం చేసి పునర్జన్మనిచ్చాడు. పూర్తి వివరాల్లోకి వెళ్ళితే. పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని చేగొమ్మ గ్రామానికి చెందిన బుర్ర మహేష్ గత మూడు రోజుల క్రితం తన పొలం దగ్గర పని ముగించుకొని తిరిగి ఇంటికి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదావశాత్తు మోటార్ సైకిల్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చేర్చగా, మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్ తరలించాగా గత నాలుగు రోజుల నుండి బ్రెయిన్ డెడ్ అయి కోమాలోకి వెళ్ళాడు... బ్రతకడం కష్టం అని వైద్యులు తేల్చి చెప్పారు. దీంతో ఆయన కుటుంబంలో విషాదంలో మునిగింది. పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు కొడుకుని కోల్పోయి కూడా అతని తల్లీ తండ్రులు మరో నలుగురికి ప్రాణం పోయాలని నిర్ణయించారు. అవయవాల నలుగురికి ఇవ్వాలని నిర్ణయించారు. వారిలోనే తన కొడుకుని చూసుకొంటామని భావించిన కుటుంబ సభ్యులు శనివారం కుమారుడి అవయవాలు దానం చేయడానికి అంగీకరించారు. అతడి ప్రధాన అవయాలు నలుగురి దానం చేసి వారికీ పునర్జన్మనిచ్చారు.ఈ విషయం తెలుకొన్న చేగోమ్మ గ్రామ ప్రజానీకం బంధువులు , మిత్రులు ఒక పక్క పుట్టెడు దుఃఖంలో ఉంటూ మరో పక్క నలుగురికి ప్రాణదానం చేయడానికి ముందుకు వచ్చిన మృతుడి తల్లిదండ్రులను గ్రామస్థులు, మండల వాసులు కొనియాడుతున్నారు. వారికి అభినందనలు చెబుతూనే ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

### భారీ ర్యాలీతో అంతిమయాత్ర

అవయవాల దానం అనంతరం మృతుడి పార్థీవ దేహాన్ని శనివారం మధ్యాహ్నం చేగొమ్మ క్రాస్ రోడ్డు వరకు తీసుకొని రాగ బంధువులు, మిత్రులు, చేగొమ్మ గ్రామ ప్రజలందరు క్రాస్ రోడ్డు నుండి పెద్ద ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. బాణసంచా కాలుస్తూ డిజే సౌండ్ సిస్టమ్తో వందలాది మంది అశృతనయనాల మధ్య బారీ బైకుల్లో ఊరేగింపుగా మూడు కిలో మీటర్ల దూరం పాటు అంతిమయాత్ర చేపట్టారు. అనంతరం దహన సంస్కారాలు చేశారు. ఎక్కడ పెద్ద ఎత్తున మహేష్ అమర్ హై అంటూ మారుమోగేలా నినాదాలు చేశారు. ఏది ఏమైనా మాములు గ్రామీణ ప్రాంతంలో పుట్టి, మధ్యతరగతి కుటుంబంలో పెరిగి ఒక వైపు పుట్టెడు దుఃఖం లో ఉండి ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకోవడంతో ఆ తల్లీ దండ్రులయినా వీరబాబు దంపతులకు ప్రతీ ఒక్కరూ కంటతడి పెట్టుకొని అభినందించటం విశేషంగా చెప్పవచ్చు.



# మావోయిస్టులంతా జనజీవన స్రవంతిలో కలవండి



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** చర్ల పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపు మేరకు గత సంవత్సర కాలం నుండి లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల కుటుంబాలు జిల్లా నుండి అజ్ఞాతంలో ఉన్న వారి కుటుంబాలతో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా చత్తీస్గడ్ రాష్ట్రం, సుక్మా జిల్లా ఎర్రపల్లి ఆర్పిసీకి చెందిన 22 మంది మావోయిస్టు పార్టీ మిలీషియా సభ్యులు శనివారం జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయిన వారికి అందిస్తున్న పునరావాస పాలసీకి ఆకర్షితులై ఈ 22 మంది మిలీషియా సభ్యులు లొంగిపోవడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పంకజ్ పరితోష్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ లు కూడా పాల్గొన్నారు. గత సంవత్సర కాలంలో లొంగిపోయిన 36 మంది మావోయిస్టు పార్టీ సభ్యుల కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేసారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన వారికి అందిస్తున్న ప్రతిఫలాలను వెంటనే వారికి అందేలా పోలీస్ శాఖ బాధ్యత తీసుకొని పనిచేస్తుందని తెలిపారు. గత సంవత్సరంలో జిల్లా నుండి మావోయిస్టు పార్టీలో వివిధ కేడర్లలో అజ్ఞాత జీవనాన్ని గడిపి జిల్లా పోలీసులు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై 36 మంది సభ్యులు లొంగిపోవడం జరిగిందని తెలియజేసారు. ఇంకా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి అజ్ఞాత జీవితాన్ని గడుపుతున్న వారు కూడా లొంగిపోయి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవనాన్ని గడపాలని విజ్ఞప్తి చేశారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తూ అక్కడ చదువుకునే యువత ఉద్యోగాలు సాధించే విధంగా మరియు వారికి అవసరమైన సౌకర్యాలను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రధానంగా వారు ఎదుర్కొంటున్న కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు విషయంలో జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అట్టి సమస్యను అతిత్వరలోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ పథకాలు అందే విధంగా చేస్తామని అన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత సిపిఐ మావోయిస్టులకు ఎవ్వరూ సహాయ సహకారాలు అందించవద్దని కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న లొంగిపోయిన సభ్యులు మరియు వారి కుటుంబాలకు ఏర్పాటు చేసిన సహపంక్తి విందులో పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన చర్ల సీఐ రాజు వర్మ, దుమ్ముగూడెం సీఐ అశోక్, ఎస్సై నర్సిరెడ్డి మరియు పోలీసు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# రోడ్డు ప్రమాదాలలో పాదచారులే అధికం

- పాదచారులకు రోడ్డు భద్రత నియమాలు
- సత్తుపల్లి ఎం.వీ.ఐ. జే.ఎన్. శ్రీనివాసరావు

**సత్తుపల్లి టౌన్, జనవరి 18, మహా:** రోడ్డు ప్రమాదాలలో రోడ్డుపై నడిచే పాదచారులే ఎక్కువ నష్టాన్ని ఎదుర్కొంటున్నారని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే.ఎన్. శ్రీనివాసరావు అన్నారు. రోడ్డు ప్రమాదాల అవగాహన పెంపొందించేందుకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జనవరి 1 నుంచి 31 వరకు "జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు" నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం సత్తుపల్లి కెపిఆర్ గౌతమ్ మోడల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రధాన కారణాలను, పరిష్కార మార్గాలను వివరించారు. పాదచారులు రోడ్డు దాటేపుడు వాహనాలను సరిగా గమనించకపోవడం, రోడ్డు మీద ఎక్కడ పడితే అక్కడ నడక, సెల్ఫోన్ లతో మాట్లాడుతూ పరధ్యాసంగా నడక, డివైడర్లను దాటుతూ రోడ్డు దాటడం వంటి అలవాట్లు ప్రమాదాలకు దారితీస్తున్నాయని ఆయన చెప్పారు. రోడ్డుపై నడిచేవారు ఈ పద్ధతులను తప్పించుకోవాలని ఆయన సూచించారు. అలాగే, ఆగి ఉన్న వాహనాలను చూసి ముందుగా లేదా వెనక నుంచి రోడ్డు దాటడం సమంజసం కాదన్నారు. డ్రైవింగ్ అవగాహన లేకపోవడం, రోడ్లు, వాహనాల కండిషన్ పట్ల నిర్లక్ష్యం, మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వంటి చర్యలు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతాయని తెలిపారు. రోడ్డు భద్రత విషయంలో పౌరునిగా బాధ్యత కలిగి ఉండాలని, ట్రాఫిక్ పోలీసులకు, మోటర్ వెహికల్ అధికారులకు సహకరించేందుకు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. స్వీట్ బెల్ట్, హెల్మెట్ ధరించి వాహనాలు నడిపించడమే కాక, జిబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటాలని, వేగ పరిమితులను మించకుండా జాగ్రత్తగా వాహనం నడపాలని వారు ప్రతిజ్ఞ చేశారు. 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే తగిన లైసెన్స్ పొందిన తర్వాత వాహనాలు నడపాలని విద్యార్థులకు సూచించారు. రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**ఖమ్మం సిటి, జనవరి 18, మహా:** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డులో ఆయన విగ్రహానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు నందమూరి తారకరామారావు తెలుగు జాతికి అందించిన విశిష్ట సేవలను గుర్తుచేసుకున్నారు. ప్రజల కోసం ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, రాజకీయ ఆరంభం నుంచి చేసిన విశేష కృషిని కొనియాడారు. అనంతరం ఖమ్మం పట్టణంలోని ఇందిరా నగర్ ప్రాంతంలో నందమూరి తారకరామారావు అభిమానులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అభిమానులు, ప్రజలు హాజరై తమ స్మరణలు వ్యక్తం చేశారు.

# ఖమ్మం భూగర్భ జలాల నీటి నాణ్యతపై అవగాహన




**ఖమ్మం సిటి, జనవరి 18, మహా:** తెలంగాణ రాష్ట్ర భూగర్భ జల శాఖ సూచనలతో, నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్‌లో భాగంగా, సంచార నీటి నాణ్యత ప్రయోగశాల వాహనం ఖమ్మం జిల్లాలో గత రెండు రోజులు పర్యటించింది. ఈ రెండు రోజుల పర్యటనలో కొణిజర్ల మండలంలోతుమ్మలపల్లి,కొణిజర్ల,గుబ్బగుర్తి గ్రామాలు ,ఏన్కూర్ మండలంలో ఏన్కూర్ , నాచారం గ్రామాలు సందర్శించబడ్డాయి. పిజోమీటర్స్ లేని గ్రామాలను ఎంపిక చేసి, రైతుల వ్యవసాయ పొలాలలోనే నీటి నమూనాలు సేకరించి, అక్కడికక్కడే పరీక్షించడం ఈ సంచార ప్రయోగశాల ప్రధాన లక్ష్యం. మొత్తం 2530 నీటి నమూనాలు సేకరించబడ్డాయి. జనవరి 18, న నాచారం గ్రామంలో భూగర్భ జలాల నీటి నాణ్యతపై అవగాహనా సదస్సు నిర్వహించబడింది. లవణాలు, ఫ్లోరైడ్, నైట్రేట్, పిహెచ్, సల్ఫర్ స్థాయిలను నిర్ధారించి, వాటి ఆధారంగా వ్యవసాయానికి అనువైన సూచనలు అందించబడ్డాయి. అధిక ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలు, పంట మార్పిడి లాభాలు, వర్షపు నీటి సంరక్షణ పద్ధతులు, ఇంకుడు గుంతల ప్రాధాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించబడింది. రైతుల సందేహాలకు సమాధానాలు అందించబడడంతో వారు ఈ కార్యక్రమంలో ఆసక్తి కనబరిచారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా భూగర్భ జల శాఖ అధికారులతో పాటు, అసిస్టెంట్ హైడ్రాలజిస్ట్ జి. విశ్ను, అసిస్టెంట్ హైడ్రోజియోలజిస్ట్ పి. నరేశ్, అసిస్టెంట్ కెమిస్ట్ జె. శిల్ప, పంచాయతీ సెక్రటరీ జె. ఉషారాణి, ల్యాబ్ అసిస్టెంట్ ఎన్. రవికుమార్, డేటా ఎంట్రీ ఆపరేటర్ బి. శ్రీకాంత్, సీనియర్ కెమిస్ట్ కె. సుదీప్, డ్రైవర్ ఎస్. శ్రీనివాస్ కీలక పాత్ర పోషించారు.



## ఖమ్మం నగరంలో శానిటేషన్ పనుల పరిశీలన

**ఖమ్మం అర్బన్, జనవరి 18, మహా:** ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య ఆదేశాల మేరకు హార్టికల్చర్ ఆఫీసర్ బెల్లం రాధిక ఆధ్వర్యంలో డిఆర్ఎఫ్ సిబ్బంది , సానిటరీ సూపర్వైజర్ తో కలిసి ఖమ్మం నగరంలో రహదారులపై ఆక్రమణలను తొలగించే చర్యలు చేపట్టారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ఐటీ హబ్ వరకు, అక్కడి నుంచి కోర్టు వరకు రహదారులపై అనధికారికంగా ఏర్పాటు చేసిన దుకాణాలు, పండ్ల వ్యాపారులు, కూరగాయల వ్యాపారులతోపుడుబండ్లను తొలగించారు. కూరగాయల వ్యాపారుల కోసం వెజ్ , నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాటు చేయబడినందున, వారు మార్కెట్ ప్రాంగణంలో వ్యాపారం చేయాలని సూచించారు. అలాగే, పండ్ల వ్యాపారుల కోసం ప్రత్యేక షాపులు కేటాయించడంతో, అందరూ రహదారులపై వ్యాపారం చేయకుండా ఉండాలని స్పష్టంగా తెలియజేశారు. రోడ్లపై వ్యాపారం కారణంగా వాహనదారులకు ఇబ్బందులు కలుగుతాయని, ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తుతాయని గుర్తుచేస్తూ, రహదారుల్ని ఆక్రమించకుండా వ్యాపారం చేయమని వ్యాపారులను కమిషన్ అధికారుల బృందం ఆదేశించింది. ఈ చర్యల వల్ల రోడ్లపై ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలు నివారించబడతాయని, పాదచారులకు మరియు వాహనదారులకు సౌకర్యవంతమైన ప్రయాణం కలగాలని అధికారులు పేర్కొన్నారు.




### తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్

## రెండో మహాసభ విజయవంతం చేయండి

**ఖమ్మం సిటి : జనవరి 18, మహా:** తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండో మహాసభను ఈనెల 19న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పేరాల కట్టయ్య భవనంలో నిర్వహించనున్నారు. ఈ సభను యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ప్రారంభించనున్నారు. ఈ మహాసభలో ముఖ్యవక్తులుగా టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ, టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న, టి యు సి ఐ మహబూబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి సూర్యం పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ ఖమ్మం ఏరియా కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్, ఏరియా అధ్యక్షులు ములకలపల్లి లక్ష్మీనారాయణ, మున్సిపల్ వర్కర్ నాయకులు దున్న గురవయ్య, కిన్నెర నారాయణ, కాంతయ్య, ధర్మయ్య, పార్థు, వీరబాబు, సావిత్రి, సరస్వతి, మోహన్, మల్సూర్, యుగంధర్, ప్రశాంత్ తదితరులు పాల్గొననున్నారు. కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలని జి రామయ్య కోరారు.



# ఆర్థిక ఇబ్బందులు తాళలేక వృద్ధ దంపతులు ఆత్మహత్య



**సత్తుపల్లి, జనవరి 18: మహా:** మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో రావి చెరువులో దూకి వృద్ధ దంపతులు శనివారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుగ్గపాడు గ్రామానికి చెందిన, పంతంగి కృష్ణారావు,(60) సీత (55) దంపతులు పిల్లలందరికీ వివాహం చేశారు. ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న కృష్ణారావుకు ఆటో రిపేరుకు రావడంతో కుటుంబ పోషణ కష్టంగా మారింది. దీంతో మనస్థాపానికి గురైన వృద్ధ దంపతులు చెరువులో దూకి శవమై కనిపించారు. ఈ రోజు తెల్లవారు జామున స్థానికుల సహాయంతో రెండు మాత్ర దేహాలను బయటకు తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

## ఘనంగా అన్నదాన కార్యక్రమాలు

**ఖమ్మం సిటి, జనవరి 18, మహా:** తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకుని ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ నగర్ వద్ద నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఆర్కార బావి సెంటర్ వద్ద పెనుగొండ ఉపేందర్ మిత్రబృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇక గత వంద రోజులుగా కాల్వ ఒడ్డు ప్రాంతంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ నిర్వాహకుడు నల్లమల్ల రంజిత ఆధ్వర్యంలో సుమారు 1000 మందికి అన్నదానం చేయడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా కూరపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల ఆశాజ్యోతి, ఆరాధ్య దైవమని, పేదల సంక్షేమం కోసం ఆయన చేపట్టిన పథకాలు చరిత్రలో నిలిచిపోయాయని తెలిపారు. ఎన్టీఆర్ ఆవిర్భావం వల్ల తెలుగు జాతి అస్తిత్వానికి మానవతా దృష్టికోణం దక్కిందని కొనియాడారు. ఆయన





ఆశయాలను కొనసాగిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గగుత్తా సీతయ్య, వడ్డం విజయ్, పెనుగొండ ఉపేందర్, గుండెపిండి నాగేశ్వరావు, సానబోయిన శ్రీనివాస్ గౌడ్, తలపనేని జయరాం, నాగండ్ల మురళి, మేకల సత్యవతి, తాళ్లూరి శ్రీనివాస్, కందిబండ నరసింహారావు, బాతరాజు కనకయ్య, రాటకొండ అశోక్, ఎస్వీ రమణ, తాడిశెట్టి స్వాతి, రంగిశెట్టి మంగమ్మ, సౌలం లావణ్య, వాడపల్లి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలలో పాదచారులే అధికం

## పాదచారులకు రోడ్డు భద్రత నియమాలు..సత్తుపల్లి ఎం.వీ.ఐ. జే.ఎన్. శ్రీనివాసరావు

**సత్తుపల్లి టౌన్, జనవరి 18, మహా:** రోడ్డు ప్రమాదాలలో రోడ్డుపై నడిచే పాదచారులే ఎక్కువ నష్టాన్ని ఎదుర్కొంటున్నారని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే.ఎన్. శ్రీనివాసరావు అన్నారు. రోడ్డు ప్రమాదాల అవగాహన పెంపొందించేందుకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జనవరి 1 నుంచి 31 వరకు "జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు" నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం సత్తుపల్లి కెపిఆర్ గౌతమ్ మోడల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రధాన కారణాలను, పరిష్కార మార్గాలను వివరించారు. పాదచారులు రోడ్డు దాటేపుడు వాహనాలను సరిగా గమనించకపోవడం, రోడ్డు మీద ఎక్కడ పడితే అక్కడ నడక, సెల్ఫోన్లతో మాట్లాడుతూ పరధ్యాసంగా నడక, డివైడర్లను దాటుతూ రోడ్డు దాటడం వంటి అలవాట్లు ప్రమాదాలకు దారితీస్తున్నాయని ఆయన చెప్పారు. రోడ్డుపై నడిచేవారు ఈ పద్ధతులను తప్పించుకోవాలని ఆయన సూచించారు. అలాగే, ఆగి ఉన్న వాహనాలను చూసి ముందుగా లేదా వెనక నుంచి రోడ్డు దాటడం సమంజసం కాదన్నారు. డ్రైవింగ్ అవగాహన లేకపోవడం, రోడ్లు, వాహనాల కండిషన్ పట్ల నిర్లక్ష్యం, మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వంటి చర్యలు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతాయని తెలిపారు. రోడ్డు భద్రత విషయంలో పౌరునిగా బాధ్యత కలిగి ఉండాలని, ట్రాఫిక్ పోలీసులకు, మోటర్ వెహికల్ అధికారులకు సహకరించేందుకు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించి వాహనాలు నడిపించడమే కాక, జిబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటాలని, వేగ పరిమితులను మించకుండా జాగ్రత్తగా వాహనం నడపాలని వారు ప్రతిజ్ఞ చేశారు. 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే తగిన లైసెన్స్ పొందిన తర్వాత వాహనాలు నడపాలని విద్యార్థులకు సూచించారు. రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




# సాగు కు అనుకూలంగా లేని భూముల పై

## సర్వే కూసుమంచి ఏడీఏ బీ.సరిత



**నేలకొండపల్లి, జనవరి 18 మహా:** సాగుకు అనుకూలంగా లేని భూములను గుర్తించేందుకు సర్వే చేపట్టినట్లు కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు బీ.సరిత పేర్కొన్నారు. మండలం లోని సింగారెడ్డిపాలెం, కట్టుకాచారం లో శనివారం పర్యటించారు. సాగుకు అనుకూలంగా లేని గుట్టలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగు కు యోగ్యం లేని భూములను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టినట్లు తెలిపారు. రెవిన్యూ, వ్యవసాయ శాఖ జాయింట్ గా సర్వే ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ నెల 16 నుంచి సర్వే శర వేగంగా సాగుతుందని పేర్కొన్నారు. సాగుకు అనుకూలంగా లేని భూముల కు రైతు భరోసా ఇచ్చేది లేదని అన్నారు. సాగుకు అనుకూలంగా ఉన్న భూములకు మాత్రమే పథకం వర్తిస్తుందని అన్నారు. గ్రామ స్థాయిలో కస్టర్ వారీగా సర్వే చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా భూములను గుర్తించిన అనంతరం తహశీల్దార్ లు, ఏవో లు కలిసి చర్చించి పూర్తి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలో ఫిర్యాదు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి యం.రాధ, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ బీ.రవి, ఏఈవో లు అరవింద్, శిరీష, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచరణకు నోచుకోని ప్రజాపాలన దరఖాస్తులు

- ఇండ్ల స్థలం ఉన్న ప్రతి లబ్ధిదారులుకి ఐదు లక్షలు ఇవ్వాలి
- రేషన్ కార్డుల సమస్యలపై ఈనెల 22న సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా
- విలేకరుల సమావేశంలో సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రం







**ఖమ్మం సిటి, జనవరి 18, మహా:** ఖమ్మం నగరంలోని ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులు ఆచరణకు నోచుకోవడం లేదని సిపిఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం ఆరోపించారు. శనివారం ఖమ్మం సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా పాలన పేరుతో ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారని, దీంతో పాటు ఆన్లైన్లలో కూడా ప్రజలు ధరఖాస్తులు చేసుకున్నారని, కాని ఇటీవల నిర్వహించిన కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డుల సర్వే చేస్తున్నరని ఇది సరికాదన్నారు. ఖమ్మం నగరంలో కేవలం 5,295 ధరఖాస్తులను మాత్రమే సర్వే చేస్తున్నరని ,కాని రేషన్ కార్డుల కోసం ప్రజా పాలన, ఆన్లైన్లో చేసుకున్న వాటిని సర్వే చేయడం లేదన్నారు. నగరంలో సుమారు 20 వేల మంది రేషన్కార్డుకు అర్హులు ఉన్నరన్నారు. అన్ని దరఖాస్తులను కలిపి ప్రభుత్వం సర్వే చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో గతంలో సుమారు ఐదు వేల మంది పేదలకు అప్పటి ప్రభుత్వం ఇంటి పట్టాలు ఇచ్చిందని ,కాని వారికి ఇంత వరకు ఇంటి స్థలం చూపించలేదన్నారు. వారికి ఇంటి స్థలాలలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నగరంలో 58 వేల మంది ఇళ్ళ కోసం దరఖాస్తులు చేసుకున్నారని, వారికి ఇళ్ళు మంజూరు చేసి ఇంటికి కోసం ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలను విడతల వారిగా కాకుండా ఒకే సారి చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతుభరోసా కింద ప్రతి ఏకరాకు రూ. 15 వేలు ఇవ్వాలని, రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున సర్వేలలో రాజకీయాలకు అతితంగా లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. రేషన్ కార్డుల సమస్యలపై ఈనెల 22న ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఏ జబ్బార్, ఎస్కె మీరా సాహెబ్, నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, వన్ టౌన్ కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా, టూ టౌన్ కార్యదర్శి బాడపట్ల సుదర్శన్, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను , అర్బన్ మండల కార్యదర్శి బత్తుల ఉపేందర్, నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 21 నుంచి సివిల్ సర్వీసెస్ క్రీడలు

**ఖమ్మం , జనవరి 18,మహా:** తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగుల కోసం జిల్లా స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడలు జనవరి 21న ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర స్థాయి పోటీలు జనవరి 23, 24 తేదీల్లో జరుగుతాయని జిల్లా యువజన మరియు క్రీడా అధికారి కార్యాలయం ప్రకటించింది. ఈ క్రీడలు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి అర్హత పొందినవారికి చక్కటి అవకాశాన్ని కల్పించనున్నాయి. అథ్లెటిక్స్, క్రికెట్, చెస్, క్యారమ్స్, హాకీ, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, బెస్ట్ ఫిజిక్, ఖోఖో, యోగా వంటి క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించబడతాయి. గింఖానా గ్రౌండ్స్, ఎల్.బి. ఇండోర్ స్టేడియం, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలు క్రీడా స్థలాలుగా నిర్ణయించబడ్డాయి. ఆసక్తిగల అభ్యర్థులు జనవరి 20వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు తమ పేర్లను జిల్లా యువజన మరియు క్రీడా కార్యాలయంలో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. మరింత సమాచారం కోసం 9618718929 నంబర్‌ను సంప్రదించవచ్చు.

### 14 ఏళ్ల మైనర్ బాలికపై
# లైంగిక దాడి యత్నం

**నిందితుడు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలింపు**

**ఖమ్మం రూరల్, జనవరి 18 , మహా:** ఓ 14 ఏళ్ల మైనర్ బాలికపై లైంగిక దాడియత్నానికి పాల్పడిన ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం గ్రామానికి చెందిన ఏర్పుల జయప్రసాద్ (జెడి)పై ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లో శనివారం ఫోక్సో కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఓ ప్రైవేట్ పాఠశాలలో బస్సు డ్రైవర్ గా పని చేస్తున్న ఏర్పుల జయప్రసాద్ ఆ స్కూల్లోని ఓ మైనర్ యువతి పై బస్సు లోనే లైంగిక దాడికి యత్నిస్తున్నాడు. దీనిని గమనించిన ఆయా తక్షణమే ఆ స్కూల్ యాజమాన్యానికి తెలపడంతో వారు అతనిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించి కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ ఘటనపై మైనర్ బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ హెచ్ ఓ ముష్కరాజు తెలిపారు. కాగా సదరు నిందితుడిని రిమాండ్కు సైతం తరలించారు. కాగా సదరు వ్యక్తి గతంలో కూడా ఇటువంటి దాష్టికానికి ఒడిగట్టినట్లు ప్రజల పేర్కొంటున్నారు. అంతేకాకుండా చర్చ్ ఫాదర్ ముసుగులో అడ్డగోలు వ్యవహారాలు సాగిస్తున్నాడని పెద్ద ఎత్తున ఆరోపణలు సైతం విన వస్తున్నాయి.

### సిపిఐ సానుభూతిపరురాలు
# మిడకంటి శేషమ్మ మృతి



**ఖమ్మం రూరల్,జనవరి 18 మహా :** ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన సిపిఐ సానుభూతిపరురాలు మిడకంటి శేషమ్మ(73) అనారోగ్యంతో శనివారం ఇంటి వద్ద మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళులర్పించారు. మృతురాలికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన వెంకటరెడ్డి, ఐ ఏ ఎల్ జాతీయ సమితి సభ్యులు ఓరుగంటి శేషగిరి, మండల సమితి సభ్యులు మిడకంటి పెద్ద వెంకటరెడ్డి , దండి రంగారావు, వెన్నం భాస్కర్, వరంగల్ క్రాస్ రోడ్ శాఖ కార్యదర్శి వెంపటి సురేందర్, కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, మద్ది శ్రీనివాస్ రెడ్డి ,మద్ది వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం విద్యుత్ ఎస్ఇకి ఆర్టిజన్ జేఏసీ మెమోరాండం

- 20వ తేదీ నుండి నిరాహార దీక్షలు ప్రారంభం
- ఆర్టిజన్ల కన్వర్షన్ వెంటనే చేయాలి



**ఖమ్మం సిటి, జనవరి 18, మహా:** విద్యుత్ సంస్థలలో అనేక ఏళ్ల తరబడి పని చేస్తున్న సబ్ స్టేషన్ ఆపరేటర్ , కంప్యూటర్ ఆపరేటర్లు ను ఆర్టిజన్ అనే పేరుతో సంస్థలో విలీనం చేసుకుని 6సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు వారికి ఎలాంటి పూర్తిస్థాయి ఉద్యోగ హక్కులు ఇవ్వలేదు . ఇకనైనా హక్కులు ఇవ్వాల్సినదిగా కోరుతూ అర్హత బట్టి వివిధ పోస్టుల లో కన్వర్షన్ చేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర వ్యాప్తము గా ఈ నెల 20 నుండి 24 వరకు ఐదు రోజులు ఎస్ఇ ఆఫీసుల వద్ద రిలే నిరాహార దీక్షలు జరుగనున్నాయి . వీటికి మద్దతు కోరుతూ అధికారులకు కార్మిక నాయకులకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా ఎస్ఈ.సురేందర్ , డివిజనల్ ఇంజనీర్లు రామారావు , నాగేశ్వరరావు , ట్రాన్స్కో స్ ఈ వారికి వినతి పత్రంములు ఇవ్వడం జరిగింది . యూనియన్లకు అతీతంగా జరిగే రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో అందరూ పాల్గొనవలసినదిగా జేఏసీ చైర్మన్ గంట శ్రీనివాసరావు పిలుపునివ్వడం జరిగింది . అనేక సంవత్సరాలు తరబడి విద్యుత్ శాఖలో ఎదుగు బోదుగు లేకుండా పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులకి ఏపీఎస్సీబీ రూల్స్ అమలు చేసి , కన్వర్షన్ చేయాలని సంస్థలో అవకాశం కల్పించాలని దీనికి అందరూ కలిసి రావాలని తెలియజేయడం జరిగింది . ఈ ప్రభుత్వమైన ఆర్టిజన్ ల బాధలు అర్థం చేసుకుని తగు న్యాయం చేయాలని కమిటీ కోరినది.ఈ కార్యక్రమంలో చైర్మన్ గంటా శ్రీనివాసరావు , శ్రీకాంత్ , ఎల్. వి కృష్ణారావు , సంధ్య , కైరున్నీస , స్వప్న , నాగలక్ష్మి , రజిని , హరిత , గ లు పాల్గొన్నారు . వివిధ కార్మిక సంఘ నాయకులైన టీ.శేషగిరి రావు , ఎం .సత్య నారాయణ రెడ్డి ,ఎం.ప్రసాద్ , ముడిక శ్రీనివాస్ , బి.ఉపేందర్ , చెన్నారావు తదితరులను కలిసి మద్దతు ఇవ్వవలసినదిగా కోరడం జరిగింది .



# గ్రామగ్రామాన "అన్న" నామస్మరణ

## కూసుమంచి మండలంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**పాలేరు, జనవరి 18,మహా:** అన్నగారు అంటూ ఆప్యాయంగా పిలిచే, అందరి మదిలో నిలిచిన నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను తెలుగు దేశం పార్టీ, ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామగ్రామాన అన్నగారి నామస్మరనతో మారుమోగింది. తెలుగుదేశం పార్టీ కూసుమంచి మండల కమిటీ ఆధ్వర్యంలో కూసుమంచి మండల కేంద్రంలో, జీళ్ళచెరువు, కేశ్వాపురం, గట్టుసింగారం తదితర గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళ్ళు అర్పించారు. కేక్ లు కట్ చేశారు. కూసుమంచి స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలకు ఆయన చేసిన సేవలను కొనియాడుతూ వక్తలు అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మందపల్లి కోటేశ్వరరావు, పార్టీ సీనియర్ కార్యకర్తలు డాక్టర్ ఇంటూరి నాగరాజ్ చౌదరి, పిట్టయ్య, నలగాటి రామనాథం, తాళ్లూరి భాస్కరరావు, షేక్ దస్తగిరి, ఆడేప శివ, ఎల్లయ్య, రాజుపేట గ్రామానికి చెందిన ఉదయ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్లో ప్రజలకు కార్యకర్తలకు పులిహోర, పండ్లు రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు.





### జీళ్ళచెరువులో అన్నదానం

కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విగ్రహం వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడిపి మండల అధ్యక్షుడు మందపల్లి కోటి, టీడీపీ సీనియర్ నాయకులు ఐతగాని భూషయ్య, ఎన్టీఆర్ ఫ్యాన్స్ మండల అధ్యక్షుడు ఐతగాని నవీన్, ఐ.కాశీలు, పెండ్ర రమేష్, ఐతగాని నాగేశ్వరరావు, కుమ్మరికుంట్ల శ్రీను, బాబు తదితరులు పాల్గొన్నారు.


### కేశ్వాపురంలో పాలాభిషేకం

మండలంలోని కేశ్వాపురం గ్రామంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్, తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బస్టాండ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు మందపల్లి కోటేశ్వరరావు, నల్లమల గోపినాథ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

# తప్పు జరిగింది..!

- ఆ రిజిస్ట్రేషన్లు రద్దు చేయండి
- సబ్ రిజిస్టర్ కు లేఖ
- గ్రీన్‌లాండ్ డెవలపర్స్ సంస్థ ప్రకటన

**ఖమ్మం, జనవరి 18 మహా:** గ్రీన్ ల్యాండ్ డెవలపర్ స్ సంస్థ అడుగు వెనక్కు వేసింది. తప్పు జరిగిందంటూ బహిరంగంగా ఒప్పుకుంది. జరిగిన రిజిస్ట్రేషన్లను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ సబ్ రిజిస్టార్కు సైతం లేఖ రాసింది. గ్రీన్లాండ్ వెంచర్ లో జరుగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్ లపై ఏఎన్ఎన్ ఛానల్ మహా పత్రిక వెలుగులోకి తేవడంతో అక్రమార్కుల ఆగడాలు బహిర్గతమైనాయి. దీంతో వెంచర్ నిర్వాహకులు జరిగిన తప్పిదాన్ని బహిరంగంగా ఒప్పుకోవడమే కాకుండా జరిగిన రిజిస్ట్రేషన్ల సైతం రద్దు చేయాలని కోరుతూ వెనకడుగు వేశారు. ఖమ్మం నగరంలో గ్రీన్‌లాండ్ డెవలపర్స్ సంస్థ సేల్ ట్రాన్సాక్షన్లలో తప్పులు జరిగాయని అధికారికంగా ప్రకటించింది. సంస్థకు చెందిన మక్కేనా రాము, వ్యాపారవేత్త, కొన్ని ప్లాట్లపై సేల్ డీడ్స్ తప్పుగా నమోదు అయ్యాయని, దానిని సరిచేయడానికి కేవలం కెన్సలేషన్ డీడ్స్ సమర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. 2024 డిసెంబరు 28న గ్రీన్‌లాండ్ డెవలపర్స్, ఖమ్మం కార్యాలయంలో కొన్ని సేల్ ట్రాన్సాక్షన్లు నమోదు చేశారు. వాటిలో 6, 80, 108, 134, 135 నంబర్లపై జారీ చేసిన సేల్ డీడ్స్ 4420/2024, 4422/2024, 4426/2024 నంబర్లతో అన్యాయంగా నమోదయ్యాయి. ఈ తప్పును గమనించిన తరువాత, గ్రీన్‌లాండ్ డెవలపర్స్ సంస్థ దాని వంతు బాధ్యతగా తక్షణమే సంభందిత వాడకరులతో సంప్రదించి, తాము చేసిన ఈ తప్పును రద్దు చేయడానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా, సంస్థ అధికారికంగా ఒక ప్రకటన జారీ చేసి, సేల్ ట్రాన్సాక్షన్లను రద్దు చేయడానికి కెన్సలేషన్ డీడ్స్‌ను సమర్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. సంస్థ ఇది పూర్తిగా అనుకోకుండా జరిగిన తప్పు మాత్రమే అని, పెద్ద సంఖ్యలో సేల్ ట్రాన్సాక్షన్లు నిర్వహించడంలో జరిగిన అవగాహన లోపమే ఇందుకు కారణమని స్పష్టం చేసింది. గ్రీన్‌లాండ్ డెవలపర్స్ సంస్థ ఈ తప్పును చక్కదిద్దడంలో తీసుకుంటున్న చర్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వేగంగా పరిష్కారం తీసుకోవాలని కోరుకుంది.


Greenlands
SATELLITE TOWNSHIP
KHAMMAM

To,
The Sub-Registrar,
Wyra, Khammam District,
Telangana.

Date: 17.01.2025

Sub: Intimation regarding the erroneous Sale transactions pertaining to Plot Nos.6, 80, 108, 134, 135 by M/s. Green Land Developers, Khammam.

Respected Sir,

I, Makkena Ramu, S/o. Venkateswara Rao, Age: 55 yrs, Occ: Business, R/o. H. No. 10-11-689/12/E, Burhanpuram, Khammam, Telangana., representing on behalf of M/s. Green Land Developers, Khammam respectfully submits that, we have performed certain number of registrations before your kind office on 28.12.2024 in favour of various parties respectively. After due verification, it came to our notice that certain Sale transactions viz., Registered Sale Deed Nos.4420 of 2024, 4422 of 2024 and 4426 of 2024 pertaining to Plot Nos.6, 80, 108, 134 and 135 were erroneously performed by us due to oversight. As such, we have informed the same to the vendees of the above said Sale transactions and they have come forward to co-operate with us in cancelling the said Sale transactions.

Therefore, we are undertaking to present the cancellation deeds pertaining to the above said erroneous Sale transactions, as early as possible to rectify the mistake happened due to oversight.

Further, we sincerely informing your kind authority that the said error in performing the aforementioned registration of Sale deeds pertaining to said Plot Nos.6, 80, 108, 134 and 135 is neither wilful nor wanton and due performing the large number of Sale transactions on that day and oversight only.

Thanking you,

Yours Sincerely,
M. Ramu.
M/s. Greenland Developers,
Makkena Ramu,
S/o. Venkateswara Rao,
R/o. H. No. 10-11-689/12/E,
Burhanpuram, Khammam, Telangana.,
Mobile No.9885155698.

Received By
17/1/2025
OFFICE OF THE
Sub Registrar of Assurances
WYRA-507 165. Khammam Dist

# సర్కారు గిడ్డంగులలో సన్న బియ్యం నిల్వలపై సమీక్ష



**ఖమ్మం సిటి, జనవరి 18, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలు, హాస్టల్ విద్యార్థులు, మరియు ప్రజల ఆహార భద్రత కోసం అందించే సన్న బియ్యం నిల్వలను ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలోని గిడ్డంగుల గోదాములలో పరిశీలన జరిగింది. ఈ సమీక్షలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. సివిల్ సప్లై ద్వారా సన్న బియ్యం సరఫరా ప్రక్రియను పరిశీలిస్తూ, నిల్వ నాణ్యత మరియు సరఫరా వ్యవస్థపై వారు ప్రత్యేక దృష్టి పెట్టారు. కార్యక్రమంలో జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ఇతర ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో నాణ్యతతో పాటు సమయపాలన కచ్చితంగా ఉండాలంటూ అధికారులకు సూచనలు చేశారు.

## రేషన్ కార్డ్ సర్వేను పరిశీలించిన తహసీల్దార్

**బోనకల్, జనవరి 18,మహా:** శనివారం మండల కేంద్రంలో బోనకల్ గ్రామంలో జరుగుతున్న రేషన్ కార్డుల సర్వేను తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ సందర్శించారు. నూతన రేషన్ కార్డులు అర్హుల జాబితాను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అలాగే కొత్త వ్యక్తులు కార్డులో చేరెందుకు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకున్న వారిని కూడా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ మాట్లాడుతూ అర్హత కలిగిన వారికీ ప్రభుత్వ నిబంధనల మేరకు రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం లిస్టులో పేరు రాని వారు మరల గ్రామ సభల్లో పెట్టుకోవడం ద్వారా రేషన్ కార్డులు పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డిటి రామచందర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుగులోతు లక్ష్మణ్,పంచాయతీ కార్యదర్శి రాజ్యలక్ష్మి, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# వన్ స్టూడెంట్... వన్ టీచర్

- పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్
- పాఠశాల వసతులపై సమీక్ష



**వైరా, 18 జనవరి 2025:** వైరా మండలం నారపనేనిపల్లి గ్రామంలో ఉన్న వన్ స్టూడెంట్ వన్ టీచర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ, డిఈఓ సోమశేఖర శర్మ పరిశీలించారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో ఒకే ఒక విద్యార్థినికి ఒక ఉపాధ్యాయురాలు పాఠం చెప్పడంతో, ప్రసార మాధ్యమాలలో ఈ విషయమై విస్తృత ప్రచారం జరిగిన తరువాత, పాఠశాలను జిల్లా అధికారులు పరిశీలించారు. గ్రామంలోని విద్యార్థులు ఎక్కువగా కార్పొరేట్ విద్య కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లిపోవడంతో, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల హాజరు శాతం తీవ్రంగా తగ్గింది. దాంతో, ప్రస్తుతం ఈ పాఠశాలలో ఒకే ఒక విద్యార్థినే మిగిలిపోయింది. అయితే, ప్రభుత్వం ఉపాధ్యాయురాలిని కొనసాగిస్తూ, పాఠశాల నిర్వహణ కొనసాగిస్తోంది. జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, గ్రామంలో రెండు రోజులపాటు పర్యటించి, మరొక ముగ్గురు విద్యార్థులను పాఠశాలలో చేర్చారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ శ్రీజ పాఠశాల పరిశీలించి, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులను కల్పించి,



విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలలు మూసివేయకుండా, మరింత మెరుగైన విద్యావసతులు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో మూతపడ్డ పాఠశాలలను తిరిగి ప్రారంభించి, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలని, గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించి, ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని అడిషనల్ కలెక్టర్ శ్రీజ కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఓ సోమశేఖర శర్మ, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఎండిఓ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంచం లోనే సజీవదహనమైన వృద్ధుడు



**నేలకొండపల్లి, జనవరి 18 మహా:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన బత్తిని వెంకులు (75) అనే వృద్ధుడు తను పడుకున్న మంచంలోనే మంటలకు ఆహుతైయ్యాడు. శనివారం తన కుటుంబ సభ్యులు వ్యవసాయ పనులకు వెళ్లారు. ఇంట్లో ఒంటిరిగా ఉన్న వెంకులు...తనకు చుట్ట తాగే అలవాటు ఉండటంతో చుట్ట ను తాగిన తరువాత ఆర్పినట్లుగా భావించి మంచం పైనే పెట్టుకుని ఉండటం వలన మంటలు వ్యాపించి ఉంటాయని.. శరీరం సహకరించక మంచం పై నుంచి లేచే స్థితిలో లేకపోవటం వలన మంటలలో సజీవ దహనమైనట్లు భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు, మృతదేహం ను సందర్శించి బోరున విలపించారు. గ్రామస్తులు పలువురు ఘటనా స్థలం ను సందర్శించారు. మృతుడు కు ఇరువురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

## ఖమ్మం నగరంలో శానిటేషన్ పనుల పరిశీలన



**ఖమ్మం సిటి, జనవరి 18, మహా:** ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య శానిటేషన్ పనుల సమీక్షలో భాగంగా అసిస్టెంట్ కమిషనర్ తో కలిసి ఇల్లందు క్రాస్ రోడ్డులో నిర్వహించిన వాల్ పెయింటింగ్స్ ను పరిశీలించారు. అలాగే, ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ఐటీ హబ్ వరకు, ఐటీ హబ్ నుంచి ఇంద్రా నగర్ వరకు చేపట్టిన కాలువల శుభ్రత మరియు రోడ్డు పరిశుభ్రత పనులను పరిశీలించారు. పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టిన కమిషనర్, టాయిలెట్లను రోజూ ఏ సమయం నుంచి ఓపెన్ చేసి, ఏ సమయంలో మూసివేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్ల శుభ్రతను పర్యవేక్షించి, సంబంధిత అధికారులకు మెరుగైన నిర్వహణకు సూచనలు చేశారు. వైరా రోడ్ నుంచి ఇందిరానగర్ వరకు గ్యాంగ్ వర్క్ ద్వారా నిర్వహిస్తున్న కాలువల శుభ్రత మరియు రోడ్డు పరిశుభ్రత పనులను సానిటరీ సూపర్వైజర్ సానిటరీ ఇన్స్పెక్టర్ తో కలిసి సమీక్షించారు. తదనంతరం టేకులపల్లి డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ ప్రాజెక్ట్, వైయస్సార్ నగర్, లకారం బంద్ వెనుక భాగంలో పార్కుల ఏర్పాటుకు అనుకూలమైన ప్రదేశాలను హార్టికల్చర్ ఆఫీసర్, అసిస్టెంట్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అందుబాటులో ఉన్న స్థలంలో ఎలాంటి ఏర్పాట్లు చేయవచ్చో వివరాలను ప్రణాళికబద్ధంగా సిద్ధం చేసి కమిషనర్ కి నివేదిక అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో శానిటేషన్ పనుల నాణ్యతకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని, పారిశుద్ధ్య నిర్వహణలో ఎక్కడా లోటు లేకుండా చూడాలని కమిషనర్ అధికారులకు సూచించారు.

## దేవాలయం అభివృద్ధి కి పాలకవర్గం కృషి చేయాలి

### మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ దయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి, జనవరి 18 మహా:** దేవాలయం అభివృద్ధి కి నూతన పాలకవర్గం కృషి చేయాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో రెడ్డిమళ్ల బాబురెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐఎన్టీయుసీ జెండా ను శనివారం ఆవిష్కరించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం పాలకవర్గం చైర్మన్ గా కనమర్లపూడి రమేష్, సభ్యులు గా అనంతు సత్యనారాయణ. కొండబాల రాంబాబు, కైలాసపు కోటేశ్వరీ, సీతారాములు, పి.సత్యం లు ప్రమాణా స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ భూముల పరిరక్షణ కు పాటుపడుతున్నారని అన్నారు. దేవాలయం అభివృద్ధి లో పాలకవర్గం భాగస్వామ్యం కావాలని సూచించారు. దేవాలయం కు భూములు ద్వారా, ఇతరత్రా ద్వారా వచ్చే ఆదాయం ను పెంపోందించి దేవాలయం ను మరింత అభివృద్ధి పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో శ్రీకాంత్, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, మాజీ సర్పంచ్లు వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, రెడ్డిమళ్ల బాబురెడ్డి, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, కడియాల నరేష్, గుండా బ్రహ్మం, అక్కం ఏడుకొండలు, మామిడిసుభద్ర, గరిడేపల్లి రామారావు పాల్గొన్నారు.

## వైరాలో కెనరా బ్యాంక్ బ్రాంచి ప్రారంభం

### బ్యాంక్ ఎ.జి.ఎం కె.ఎస్. మాధవి

**వైరా, జనవరి 18, మహా:** వైరా పట్టణం, మధిర రోడ్డులో శనివారం కెనరా బ్యాంక్ బ్రాంచి ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ రీజినల్ మేనేజర్ కె.ఎస్. మాధవి జ్యోతి ప్రజ్వలన చేసి, పూజలు నిర్వహించిన అనంతరం ఖాతాదారుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ, వైరా ప్రాంతం వ్యవసాయాధారితమైన ప్రాంతంగా ఉన్నందున రైతులకు ప్రత్యేక సేవలు అందించనున్నట్లు చెప్పారు. గృహ నిర్మాణం, వాహన కొనుగోలు, బంగారు నగలపై రుణాలు అందిస్తామని పేర్కొన్నారు. రైతులకు తమ పట్టాదారు పాస్ పుస్తకాలపై రూ. 2 లక్షల వరకు రుణాలు అందించనున్నట్లు తెలిపారు. ఆ పరిమితి దాటితే మార్టేజ్ చేయాల్సి ఉంటుందని కూడా వివరించారు. మాధవి, బ్యాంక్ ఖాతాదారుల అవసరాల మేరకు త్వరలో లాకర్ సౌకర్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే, బాలల సేవింగ్స్, విద్యా రుణాలు కూడా అందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ టి.చక్రధర్, డి.ఎం. మైలారప్ప, డి.ఎం. అలోక్ మిశ్రా, ఇతర బ్యాంక్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ కి ఘన నివాళులు



**ఖమ్మం సిటి, జనవరి 18, మహా:** ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఎన్టీఆర్ తెలుగు జాతికి వన్నెతెచ్చిన మహోన్నత వ్యక్తి అని నేతలు కొనియాడారు. కాంగ్రెస్ నిరంకుశ పాలనకు, ఢిల్లీ రాజకీయ అరాచకాలకు వ్యతిరేకంగా ఎన్టీఆర్ గారు గొంతెత్తిన యోధుడని పేర్కొన్నారు. తెలుగు ప్రజల హక్కుల కోసం ఎన్టీఆర్ చేసిన పోరాటాలను ఎప్పటికీ మరచిపోలేమని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతీ తెలుగువాడి బాధ్యత అని పేర్కొన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం, ఆస్తిలో ఆడపడుచులకు సమానహక్కు, హార్స్ పవర్ 50 రూపాయల కరెంటు, బీసీలకు రిజర్వేషన్లు లాంటి పథకాలతో ఎన్టీఆర్ సామాజిక సమానత్వానికి మార్గదర్శకుడయ్యారు. పటేల్ పట్వారి వ్యవస్థలను అంతమొందించిన విప్లవకారుడు ఎన్టీఆర్ అని తెలిపారు. ఎన్టీఆర్ తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడని, ఆయన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న పురస్కారాన్ని ప్రదానం చేయాలని డిమాండ్ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, వాచేపల్లి లక్ష్మారెడ్డి, భాషబోయిన వీరన్న, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మాజీ జెడ్పిటిసి వరప్రసాద్, తాళ్లూరి జీవన్, బంక మల్లయ్య, శంకర్, బలుస మురళీకృష్ణ, నాగరాజు, బిక్షం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలు



**బోనకల్, జనవరి 18, మహా:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఏడు కోట్ల ప్రజల అభిమాన నటుడు, నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ జెండా ఆవిష్కరించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అట్టడుగు వర్గాలకు న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీని స్థాపించి అన్ని వర్గాల వారికి రాజకీయ ప్రవేశం కల్పించడంతో పాటు, ప్రతి మనిషికి కూడు, గుడ్డ, నీడ కావాలని, ఎన్నో సంస్కరణలతో సుపరిపాలన అందించి ఎన్టీఆర్ తెలుగు వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ఎన్టీ రామారావు కి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నందమూరి సత్యనారాయణ, సాదినేని హనుమంతరావు, మైనేని రవికుమార్, మరీదు బరకయ్య, బంధం రంగయ్య, మండేపూడి గోర్కే, బండి రామారావు,, ఏసు పోగు నాగేశ్వరరావు, మామిళ్ళ నరసింహారావు, బంధం అనిల్, మామిళ్ళ కొండ, పులగం హనుమంతరావు, దుగ్గి భద్రయ్య, గంగుల శ్రీను, కొంగర జగన్మోహన్ రావు, పాటి బండ్ల సుబ్బారావు, మోదేపల్లి శ్రీనివాసరావు, చావా హనుమంతరావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, రావుట్ల వెంకటాచారి, వంగల నాగేశ్వరరావు, గంగూరి రాఘవరావు, పంతంగి శ్రీనివాసరావు, రావట్ల కోట చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావుగారి 29వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని సీతా నగరం (పాలడుగు )గ్రామంలో వనమా. నాగేశ్వరరావు, హరిబాబు గార్ల సహకారం తో సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ముందుగా పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, మైనేని రవికుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు గుడారి. వెంకయ్య, బుర్రి. అమీద్ బాబు నల్లమోతు నాగేశ్వరరావు, చెంగల ముత్తయ్య ,శ్రీకాంత్, బొల్లం శీను, వెంకటేశ్వరరావు, నంబూరి చంద్రావు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

## టీజీ ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు



**సత్తుపల్లి టౌన్, జనవరి 18,మహా:** తెలుగు ప్రజల ఆరాధ్య దైవంగా నిలిచిన నందమూరి తారక రామారావు సేవలు చిరస్మరణీయమని టీజీ ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు అన్నారు. శనివారం సత్తుపల్లి మున్సిపల్ దగ్గర రాష్ట్రీయ రహదారిపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. మువ్వ విజయ్ బాబు మాట్లాడుతూ, ఎన్టీఆర్ రాజకీయాల్లో చేసిన విశేష సేవలను వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించిన ఎన్టీఆర్, ముఖ్యమంత్రిగా పేద ప్రజల సంక్షేమాన్ని ప్రధానంగా భావించారన్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం వంటి పథకాలు అమలు చేయడం ద్వారా పేదలకు భరోసాను అందించారన్నారు. తెలుగు భాష, సంస్కృతిని గౌరవించి, ప్రపంచానికి తెలుగువారి గౌరవాన్ని చాటిన ఎన్టీఆర్ సేవలను ప్రజలు ఎప్పటికీ స్మరించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మువ్వ విజయ్ బాబు అభిమానులు, కార్యకర్తలు, సత్తుపల్లి మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆర్టీసీ బస్సును

# ఢీకొట్టిన కోళ్ల వ్యాన్

**సత్తుపల్లి టౌన్ , జనవరి 18 , మహా:** ఖమ్మం నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఆర్టీసీ బస్సు గంగారం వద్ద ప్రమాదానికి గురైంది. అశ్వరావుపేట వైపు నుంచి వస్తున్న కోళ్ల వ్యాన్ బస్సును రాసుకుపోయింది. ఈ ఘటనలో బస్సు గ్లాసులు ఒత్తిడికి గురవడంతో గాజు పెంకులు నలుగురికి గుచ్చుకున్నట్లు సమాచారం. ఇజరి గాయాలతో బాధపడుతున్న నలుగురికి సంఘటన స్థలంలోనే స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం ప్రయాణికులను వేరే బస్సులో వారి గమ్యస్థానాలకు పంపించారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 38 మంది ప్రయాణికులు ఉన్నారు. స్వల్పంగా జరిగిన ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదులు నమోదు చేయలేదు.

# శ్రీసిటీ చైర్మన్ గరికపాటి వెంకట్రావుకు మాతృవియోగం

**ఖమ్మంరూరల్, జనవరి 18, మహా:** ఖమ్మం రూరల్ మండలం బారుగూడెం పంచాయతీపరిధిలోని శ్రీసిటీ చైర్మన్ గరికపాటి వెంకట్రావు, వీవీ డెవలపర్స్ అదినేత గరికపాటి ఆంజనేయప్రసాద్కు శనివారం మాతృవియోగం జరిగింది. వారి మాతృమూర్తి గరికపాటి వెంకటరత్నం(93) ఖమ్మం రూరల్ మండలం పోలెపల్లిపంచాయతీ పరిధిలోని భద్రాద్రి కాలనీలో గల స్వగృహంలో తుదిశ్వాస విడిచింది. విషయం తెలుసుకున్న పలు పార్టీల నాయకులు, ప్రముఖులు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా వారి తండ్రి గత నెల రోజుల క్రితమే మృతి చెంది శోకసంద్రంలో ఉండగా.. మాతృమూర్తి మృతి చెందంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యాంతమయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు వై. విక్రమ్, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, బాలసాని లక్ష్మినారాయణ, మద్ది మల్లారెడ్డి, సబండి జగదీష్, భూక్య సురేష్నాయక్, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బచ్చు విజయ్కుమార్, కార్పొరేటర్లు, రియల్ వ్యాపారులు, శ్రీసిటీ సిబ్బంది కోట గోపాల్ రెడ్డి, ఉన్నం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

